**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**తేదీ :10.12.2015**
**విజయవాడ**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: 2014 డిఎస్‌సి కోర్టు కేసులు త్వరగా తేల్చి, వెంటనే ఉద్యోగం ఇవ్వాలి.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 2014 డిఎస్‌సికి నవంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చారు. మే పరీక్షలు జరిపి జూన్ 2న ఫలితాలు ప్రకటించారు. జూన్ 14న 10,313 డిఎస్‌సి అభ్యర్థులను టీచర్లుగా ఉద్యోగ నియమకాలు జరుపుతామని ప్రకటించారు. తరువాత ఆ తేదిని వాయిదా వేస్తూ సెప్టెంబర్ 5న ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. అప్పటినుండి ఇప్పటివరకు కోర్టులో కేసులున్నాయని వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. ప్రతినెల నియమకాలు జరుపుతామని అభ్యర్థుల్లో ఆశలు రేకెత్తించి వాయిదాలు వేశారు. మీరు ఉద్యోగం ఇస్తారని ఎదురుచూసి సంవత్సరం పూర్తి అయ్యింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పరీక్షలు రాసి ఎదురు చూసిన యువతీయువకులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. అంతేకాదు ఎటొచ్చి "మనకు ప్రభుత్వ టీచరు ఉద్యోగం వస్తుందని" ఇతర ప్రయత్నాలు చాలించి నిమ్మకుండి పోయారు. ప్రభుత్వం కోర్టుల్లో కేసులు కారణం చెప్పి రిక్రూట్‌మెంట్ వాయిదా వేయడం సమంజసం కాదు. కనుక ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీని తక్షణం అమలు జరపాలి. సెలెక్ట్ చేసిన వారికి పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి